క్లుప్తంగా

అర్హులకు న్యాయం చేస్తాం

హుజూర్‌నగర్ : పోడు భూములను సాగు చేసుకుంటున్న వారిలో అర్హులకు న్యాయం చేస్తామని ఆర్డీఓ వెంకారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, అటవీ శాఖల అధికారులతో పోడు దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులలో అర్హులు ఎంత మంది ఉన్నారనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి న్యాయం చేస్తామని చెప్పారు. సమావేశంలో రెవెన్యూ, అటవీశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



నగదు అందజేస్తున్న అనంతమ్మ

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో అభివృద్ధి పనులకు మండల కేంద్రానికి చెందిన అలుగుబెల్లి అనంతమ్మ తన భర్త నారాయణరెడ్డి జ్ఞాపకార్థం మంగళవారం రూ.1,02,600ల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లపాటి శ్రీనివాస్, పెనుగొండ వెంకట దుర్గాప్రసాద్, ఎల్వీ ప్రసాద్, దాసరి వెంకన్న, వేట సైదారావు, అక్కినేపల్లి రవి, దాత కుటుంబసభ్యులు అలుగుబెల్లి సీతరామిరెడ్డి, కాంపెల్లి రుక్మిణి, రామిరెడ్డి, సునీత పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులతో బీఆర్‌టీయూ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ టు కోదాడ ఆటో యూనియన్ (బీఆర్‌టీయూ అనుబంధ) సమావేశాన్ని మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ నియోజకవర్గ అధ్యక్షుడు పి.ఉపేందర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కె.బాలకృష్ణచారి, కార్యదర్శిగా నాగరాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జానీ, మురళి, జలీల్, ఆలీబాబా, జానయ్య, నాగరాజు, ప్రసాద్ లక్ష్మీనారాయణ, కాశయ్య, నాగేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, కార్యదర్శికి సన్మానం



సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపీపీ ఎలక బిందు, అధికారులు

మునగాల : ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికై అవార్డు పొందిన మండలంలోని కోదండరామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరకొండ రమేష్, కార్యదర్శి కవితను మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ఎన్టీఆర్ నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన అంగరాజు లక్ష్మయ్య కుటుంబసభ్యులకు, ఎస్‌కే పర్వీనా కుటుంబసభ్యులకు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి రూ. ఐదు వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆమెవెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, 5వ వార్డు కౌన్సిలర్ అలక సరితాసైదిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, ఖైరూన్, ఇస్తీయాక్, జాన్, సైదా తదితరులు ఉన్నారు.

నాన్ అఫీషియల్ సభ్యురాలిగా ధనమ్మ




నేరేడుచర్ల : జిల్లా వినియోగదారుల రక్షణ మండలి నాన్ అఫీషియల్ సభ్యురాలిగా నేరేడుచర్లకు చెందిన పర్వత ధనమ్మను నియమిస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన ప్రతిఒక్కరికి ధనమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

వామ్మో.. రూ.28 వేలా



కొమ్మబండతండా గ్రామ పంచాయతీ కార్యాలయం



కొమ్మబండ తండా గ్రామ పంచాయతీకి వచ్చిన మార్చి నెల కరెంట్ బిల్లు

- కొమ్మబండతండాకు భారీగా కరెంట్ బిల్లు
- ప్రతినెలా రూ.5 వేల లోపే..
- మార్చి నెల బిల్లు చూసి అవాక్కయిన పంచాయతీ కార్యదర్శి
- విద్యుత్ అధికారులు పరిశీలించాలని వేడుకోలు

చిలుకూరు : ఆ గ్రామంలో 102 ఇళ్లు.. 421 మంది జనాభా.. రెండు తాగునీటి ట్యాంక్‌లు.. 37 వీధి దీపాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు ప్రతినెల సాధారణంగా రూ.3 వేల నుంచి గరిష్టంగా రూ. 6వేల వరకు విద్యుత్ బిల్లు వచ్చేది. కానీ ఈనెల (మార్చి నెలది) మాత్రం ఏకంగా రూ.28 వేలకు పైగా బిల్లు వచ్చింది. ఇక మంగళవారం విద్యుత్ బిల్లు పేపర్ చూసి అవాక్కవడం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకాంక్ష వంతయింది. ఈ ఘటన చిలుకూరు మండలంలోని చిన్న గ్రామ పంచాయతీ అయిన కొమ్మబండతండా గ్రామంలో జరిగింది.

జీపీలో కేవలం రూ. 799..

కాగా, వీధి దీపాలకు రూ.1018 కరెంట్ బిల్లు రాగా, గ్రామంలో ఉన్న ఒక మోటార్‌కు రూ. 979, రెండో విద్యుత్ మోటార్‌కే రూ. 26,831 బిల్లు వచ్చింది. దీంతో మొత్తం 28 వేల 828 విద్యుత్ బిల్లు వచ్చింది. కాగా ఈ గ్రామంలో 102 ఇళ్లలో 10 ఇళ్లకు జెర్రిపోతులగూడెం గ్రామం నుంచే తాగునీటి సరఫరా ఉంటుంది. అయినా ఇంత పెద్ద మొత్తంలో బిల్లు వచ్చింది. దీంతో రెండో విద్యుత్ మోటార్‌కు ఎక్కువ బిల్లు రావడంపై మండల విద్యుత్ అధికారికి తెలియజేసినట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామ పంచాయతీ సాధారణ అకౌంట్‌లో కేవలం రూ.779 మాత్రమే ఉన్నాయని కరెంట్ బిల్లు ఎలా చెల్లించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు కూడా ఇంత బిల్లు రాదని పాలకవర్గం అంటున్నారు. భారీగా వచ్చిన కరెంట్ బిల్లు గ్రామ పంచాయతీ నుంచి చెల్లించే పరిస్థితిలో లేమని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతస్థాయి అధికారులు స్పందించి కరెంట్ బిల్లు సమస్యల పరిష్కరించాలని కోరతున్నారు.

బిల్లు చెల్లించడం సాధ్యం కాదు



మా గ్రామ పంచాయతీకి గత నెలకు సంబంధించి రూ.28 వేల కరెంట్ బిల్లు వచ్చింది. మాది చిన్న గ్రామ పంచాయతీ. అంత కరెంట్ బిల్లు చెల్లించడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేస్తే పరిశీలిస్తామన్నారు. మా సమస్యను పరిష్కరించాలి

– ఆకాంక్ష, గ్రామ పంచాయతీ కార్యదర్శి

మాజీ ఎంపీ అజారుద్దీన్‌కు ఘన స్వాగతం



అజారుద్దీన్‌ను సన్మానిస్తున్న ఎంపీ ఉత్తమ్

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ అజారుద్దీన్ మంగళవారం హుజూర్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి బయలుదేరి ర్యాలీగా మఠంపల్లి మండలం రఘునాథపాలెం ఇఫ్తార్ విందుకు వెళ్లారు. అంతకుముందు పట్టణంలో గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎంపీ ఉత్తమ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, యరగాని నాగన్న, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కొట్టే సైదేశ్వరరావు, గల్లా వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, శెట్టి రాంచంద్రయ్య, కె.భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, బి.గోపాల్, అంజన్‌రెడ్డి, మంజూనాయక్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని రహేమానియా మసీదు, రాజీవ్‌నగర్‌లో గల మసీదుల్లో సీపీఎం ఆధ్వర్యంలో ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నిష్టతో ఉపవాస దీక్ష చేపడుతారని అన్నారు. రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకోవాలన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, నాయకులు తిరుపతయ్య, రామ్మూర్తి, పఠాన్, జానీ, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీనివాస్ తదితరులున్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి



పాలకవీడు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నేరేడుచర్ల : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ వెంకారెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, తహసీల్దార్ సరిత, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

పాలకవీడు : రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ భూక్యా గోపాల్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఏఓ రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, ఏఎంసీ నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



చింతలపాలెంలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గరిడేపల్లి : కట్టవారిగూడెంలో జీపీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముక్త్యాల మేజర్ లిఫ్ట్ ద్వారా 4 మండలాలలో 56,000 ఎకరాల భూమికి సాగునీరు, తాగు నీరు అందిస్తామని చెప్పారు. మైనర్, మేజర్ కాల్వలకు లైనింగ్‌ల ద్వారా చివరి భూములకు కూడా పుష్కలంగా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చింతలపాలెం మండలంలోని ప్రతి గ్రామానికి సుమారు రూ.2 కోట్లు నుంచి రూ.15 కోట్ల వరకు నిధులు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకో 6 నెలల్లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలో చింతలపాలెం మండలంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అద్భుతంగా పని చేస్తున్నారని ప్రజాసేవతో పాటు, పార్టీని కూడా బలోపేతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రజిత, ఎంపీపీ కె.వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చంద్రకళ, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, ఎంపీటీసీ సైదిరెడ్డి, మహాత్యం, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణరెడ్డి, నాయకులు మతీన్, మైబెల్లి, శ్రీనివాస యాదవ్, రామకోటిరెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కట్టవారిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఏనాడు జరగని అభివృద్ధిని తాను మూడేళ్ల కాలంలో చేసి చూపించానని తెలిపారు. పంచాయతీ కార్యాలయ భవనాన్ని నాణ్యతతో నిర్మించాలన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మీసాల అపర్ణ, ఎంపీటీసీలు సందీప్, రాములునాయక్, ఉప సర్పంచ్ గందె ఉపేందర్, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గందె వినోద, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గందె అంజయ్య, కార్యదర్శి మన్సూర్‌అలీ, నాయకుడు వీటీ నాయక్, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో కంటి సమస్యల పరిష్కారం

హుజూర్‌నగర్ : కంటి వెలుగు పథకంతో పేదల కంటి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఉపేంద్ర సైదులు, జక్కుల శంబయ్య, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

సిలార్ మియా మృతి బాధాకరం

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కే దస్తగిరి తండ్రి ఎస్‌కే సిలార్ మియా అకాల మృతి బాధాకరమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కల్మలచెరువులోని సిలార్ మియా కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు తదితరులున్నారు.

వైభవంగా మాస శివరాత్రి పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకం నిర్వహించారు. స్వామివారికి బిల్వార్చన, సహస్రనామ కుంకుమార్చన విశేష పుష్పాలంకరణ, నాగహారతి, బిల్వహారతి, నందిహారతి, త్రిశూల హారతి, నక్షత్ర హారతి, నవమ, ఏకదశ హారతి తదితర హారతులతో పాటు లక్ష్మీగణపతి, రుద్ర నవగ్రహ వాస్తు హోమం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్నెగుండ్ల వెంకటేశ్వర్లు, ఆలయ అధ్యక్షుడు కొంగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కీత శ్రీనివాస్, కృష్ణమూర్తి, కీత కోటయ్య, చంద్రయ్య, సైదయ్య, రామ్మూర్తి, వెంకటరమణ, శ్రీరామయ్య, సూరయ్య అర్చకులు పాల్గొన్నారు.

వెండి పూజా సామగ్రి అందజేత

కీతవారిగూడెంలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయానికి హుజూర్‌నగర్‌కు చెందిన కన్నెగుండ్ల పుష్పావతి జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటేశ్వర్లు 3 కిలోల వెండితో నాగ హారతి, బిల్వ హారతి, నంది హారతి, త్రిశూల హారతి, నక్షత్ర హారతి, నవమ, ఏకదశ హారతి తదితర హారతులను (పూజ సమాగ్రి) తయారు చేయించి వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కాసం సుభాషిని, కార్యదర్శి ఓరుగంటి లక్ష్మీమానస, కోశాధికారి సోమిశెట్టి శ్రవంతి, తమ్మిన సుజాత, ఉప్పల రామ్ నరేష్, చిల్లంచర్ల ఆనంద్, గీత తదితరులు ఉన్నారు.

వికలాంగ మహిళల రక్షణలో ప్రభుత్వం విఫలం

గరిడేపల్లి : వికలాంగులైన మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. మంగళవారం గరిడేపల్లిలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వికలాంగ మహిళలకు రక్షణ కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో మతిస్థిమితం లేని మహిళలు, మానసిక వికలాంగురాళ్లపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురాకుంటే కేసీఆర్ ప్రభుత్వం పతనం ఖాయమని హెచ్చరించారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు గోపియాదవ్, నరేష్‌రెడ్డి, రామకృష్ణ, అశోక్, లక్ష్మణ్ తదితరులున్నారు.

తెలంగాణలో 'కంటి వెలుగు' విఫలం

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు కొండా భీమయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెబుతున్న కంటి వెలుగు వైద్య శిబిరం వద్ద ఎలాంటి మౌలిక వసతులు లేవని, కంటి వెలుగు పథకం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆయనవెంట ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ కోశాధికారి పాతకొట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్, తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

నడిగూడెం : మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాంపల్లి రామచక్రం (76) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావిళ్ల సీతారామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, సీనియర్ సిటిజన్స్ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, నాయకులు వెంకటేశ్వరరావు, కె.విద్యాసాగర్‌రావు, సూర్యప్రకాష్, ఎండీ.ఖలీల్ అహ్మద్, రాంపల్లి వెంకటేశ్వర్లు, గుండు అనంతరాములు తదితరులు సంతాపం ప్రకటించారు.

పేదలకు రఘున్న చేయూత



బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని పీక్లానాయక్ తండాకు చెందిన 12 నిరుపేద కుటుంబాలకు ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో రఘున్న చేయూత ద్వారా సోమవారం బియ్యం పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున 12 కుటుంబాలకు 300 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు హనుమా, నాగు, కిస్నా, నాగా, బిచ్చాలు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం సెక్టార్‌లోని దొండపాడులో గల 3వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల అభివృద్ధి పరిశీలన నివేదిక కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోట సంధ్యారాణి, వార్డు సభ్యులు పి.నాగేశ్వరరావు, స్కూల్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ యాత్ర విజయవంతం

మునగాల : రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఈ నెల 16 నుంచి 19 వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ రక్షణ జీపు యాత్ర విజయవంతమైందని కులవివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు తెలిపారు. మంగళారం జీపు యాత్ర మునగాలకు చేరుకున్న సందర్భంగా స్థానిక గణపవరం క్రాస్ రోడ్డులో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన మోదీ సర్కార్ ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధును రాజకీయాలకతీతంగా ఇవ్వాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మైనార్టీ నాయకుడి కుటుంబానికి పరామర్శ



బరాఖత్‌గూడెంలో దస్తగిరిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు, ప్రెస్‌క్లబ్ మండల ఉపాధ్యక్షుడు షేక్ దస్తగిరి కుమారుడు మాహీర్‌కు ఇటీవల హైదరాబాద్‌లో మెదడుకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగింది. దీంతో మంగళవారం గ్రామంలో దస్తగిరి కుటుంబాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పరామర్శించి రూ.పది వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, ఎంపీపీ ఎలక బిందు, సర్పంచ్ కొప్పుల వీరమ్మ, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు గోదాటి వెంకన్న, నాయకులు ఉప్పల ఇంద్రారెడ్డి, ఎల్‌పీ.రామయ్య, రామకృష్ణ, కోటేష్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ ఎలక బిందు

మునగాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహించవద్దని ఎంపీపీ ఎలక బిందు హెచ్చరించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారులుగా ఉండి మండల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రస్తుత వేసవిలో తాగునీటి ఎద్దడి, విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో మండల అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. రెండవ విడత గొర్రెలు అర్హులకు చేరేలా కృషిచేయాలన్నారు. కాగా ఈ సమావేశానికి పలువురు సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎస్ఐ పి.లోకేష్, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శశిధర్‌రెడ్డి పరామర్శ

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండలో ఇటీవల మృతి చెందిన కాన్వాసింగ్ ఏజెంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇర్ల అప్పిరెడ్డి, అర్వపల్లి రాంబాయమ్మ కుటుంబసభ్యులను బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఇర్ల సత్యనారాయణరెడ్డి, అర్వపల్లి హనుమంతరావు, ఇర్ల వెంకటనర్సింహారెడ్డి, నారపరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కుక్కడపు నాగరాజు, బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, వట్టికూటి నాగయ్య, హసన్‌అలీ, ఉపేందర్, దున్నా ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన

నేరేడుచర్ల : నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళల కోసం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మంగళవారం విశేష స్పందన వచ్చింది. నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న వైద్యాధికారులు నాగిని, సీతామహాలక్ష్మి, శృతిలు 70 మంది మహిళలలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వాతి, జయమ్మ, సునీత, జగదీశ్వర్, రేణుక, మమత, నాగేంద్రమ్మ, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, ధనలక్ష్మి, గురువమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని తొగర్రాయిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అమరనాయిని సంధ్యవెంకటేశ్వరరావు, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, డాక్టర్ వీరేంద్రనాథ్, ఏడుకొండలు, కార్యదర్శి అవినాష్ తదితరులు ఉన్నారు.

బీజేపీని గద్దె దించాలి

నేరేడుచర్ల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం మండలంలోని గంటవారిగూడెంలో నిర్వహించిన ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, లక్ష్మి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువు శివాలయంలో ఘనంగా మాసకల్యాణం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో స్వామివార్ల విగ్రహాలకు పూలతో, పట్టు పీతాంబ్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ వంటి కార్యక్రమాలతో కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ



మైక్‌సెట్ అందజేస్తున్న వెంకటరెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1973 బ్యాచ్ పూర్వ విద్యార్థి అన్నపురెడ్డి వెంకటరెడ్డి మంగళవారం రూ.30 వేల విలువ గల మైక్‌సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయశ్రీ, పూర్వ విద్యార్థులు ఎంఎస్ఎన్ రాజు, కొప్పుల వీరారెడ్డి, అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సైదేశ్వరరావు



సైదేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

కోదాడరూరల్ : టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోదాడ పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ముత్తినేని సైదేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం పార్టీ నాయకులు, అభిమానులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడికి, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఉప్పుగండ్ల శ్రీనివాస్, చేపల శ్రీను, సహదేవ్, జనార్దన్‌రెడ్డి, సైదయ్యగౌడ్, రాంమోహన్‌రావు, బాబాషరీపుద్దీన్, ఎర్ర నర్సయ్య, వివేకనంద, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.